

మంగళవారం | 10 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 8


## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- 66 దరఖాస్తుల స్వీకరణ



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్–09( ప్రజాజ్యోతి) ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో

మిగతా 2 లో...



# రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, మద్దతు ధర కల్పించడమే లక్ష్యం

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- పేదల భూములకు అన్యాయం జరగనివ్వను
- త్వరలోనే మర్రిపల్లి ప్రాజెక్టు పనులు పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్, 9: ప్రజాజ్యోతి. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం మర్రి పల్లి గ్రామంలో 10లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా సమాఖ్య సంఘాన్ని, మారుపాక గ్రామంలో వ్యవసాయ గోదాం ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. రాష్ట్ర ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీరు, నాణ్యమైన విద్యుత్, నాణ్యమైన విత్తనాలు,పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.. దేశంలో రైతు సంక్షేమానికి జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రారంభమైన శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల నుంచి మొదలుకొని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వరకు రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా ఉన్నాయని గుర్తుచేశారు. ఎల్లంపల్లి, జూరాల, ఎల్ఎండీ, మిడ్ మానేరు వంటి ప్రాజెక్టులు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గతంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించక ఇబ్బందులు పడుతున్న సమయంలో 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.2,400కు పైగా కనీస మద్దతు ధర లభిస్తున్న నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను

మిగతా 2 లో...

## రైతులకు ఇబ్బందులు కలిగిస్తే అధికారులపై వేటు



- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి అడ్లూరి
- ధర్మారం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు –
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

ధర్మారం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, కొనుగోలు ప్రక్రియలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు.ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ధాన్యం సేకరణను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో మేడారం రిజర్వాయర్ నుంచి ధర్మపురి నియోజకవర్గానికి చుక్కనీరు కూడా

మిగతా 2 లో...

## గడీ బురుజుల స్థలాన్ని కాపాడాలి.. వివాదాస్పద ప్రాజెక్టును రద్దు చేయాలి!

- చారిత్రక వారసత్వ పరిరక్షణకు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలి
- గడీ బురుజుల స్థల పరిరక్షణకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పిలుపు
- ఈ నెల 11న అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో ప్రత్యేక సమావేశం
- పట్టణ చారిత్రక సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది



కోరుట్ల, నవంబర్ 9 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణ చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన గడీ బురుజుల స్థలాన్ని పరిరక్షించడంతో పాటు, ఆ స్థలానికి సంబంధించిన వివాదాస్పద ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ అధికారులను కోరారు. పట్టణ చరిత్ర,సంస్కృతి, వారసత్వానికి గుర్తుగా నిలిచిన గడీ బురుజుల

మిగతా 2 లో...

## భువన్ సర్వేను వేగవంతం చేయాలి

›› నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.



కరీంనగర్, నవంబర్ 9( ప్రజాజ్యోతి) నగరపాలక సంస్థ పరిధిలో ఆదాయ మార్గాలను మెరుగుపరచడంలో భాగంగా చేపట్టిన 'భువన్' సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని 12 వ డివిజన్‌లో ప్రారంభమైన భువన్ సర్వేను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం భువన్ సర్వే మొబైల్ యాప్ పనితీరును, సర్వే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... .గతంలో జియో ట్యాగింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్న కొత్త, పాత భవనాల భువన్ సర్వే ప్రారంభించినట్లు వెల్లడించారు. సర్వే మొబైల్ ఆప్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కగా వివరాలను నమోదు చేయాలని రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిదిలోని పెండింగ్ లో ఉన్న ప్రతి అసెస్మెంట్ కు సంబంధించిన సరైన సమాచారాన్ని డిజిటలైజ్ చేయాలన్నారు.భువన్ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, ఆర్వో నియాజ్, ఆర్ఐ శ్యామ్, వార్డు ఆఫీసర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు..

**ఆర్డీఓ కార్యాలయాల్లో.**

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 05 దరఖాస్తులు, అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండల కార్యాలయాల్లో.**

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీఓల ఆధ్వర్యంలో నిర్వహించి,ప్రజల నుంచి దరఖాస్తులుస్వీకరించారు.మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు.. బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 02, చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 05, గంభీరావుపేట మండలం 05, కోనరావుపేట మండలం 0, ముస్తాబాద్ మండలం 06, రుద్రంగి మండలం 01, తంగళ్లపల్లి మండలం 03, వీర్నపల్లి మండలం 02, వేములవాడ అర్బన్ మండలం 0, వేములవాడ రూరల్ మండలం 02, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 01 చొప్పున వచ్చాయి.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే అధికారులపై వేటు

(మొదటి పేజీ తరువాయి...)

అందలేదని మంత్రి విమర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసిందని తెలిపారు. చామనపల్లిగ్రామాన్ని పూర్తిస్థాయి ముంపు గ్రామంగా ప్రకటించి, సుమారు రూ.350 కోట్లతో పరిహారం, పునరావాసం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ధర్మారం మండల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు త్వరలోనే నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రెండేళ్ల అనంతరం జరగనున్న ఎన్నికల్లో పూర్తి విశ్వాసంతో ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ సోముల వెంకటరెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ మంద శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొత్త నరసింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రూప్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు చింతల ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్లు మేన్నేని వెంకటేశ్వరరావు, బద్దం లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింగాపూర్ సర్పంచ్ బంగుటపు కొమురయ్య, నాయకంపల్లి తండా సర్పంచ్ రవి, సీఈఓ బుచ్చయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడీ బురుజుల స్థలాన్ని కాపాడాలి.. విఎల్టీని రద్దు చేయాలి!



(మొదటి పేజీ తరువాయి...)

స్థలాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

**– చారిత్రక సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత**

గడీ బురుజుల స్థలం కేవలం ఒక భూమి మాత్రమే కాదని, కోరుట్ల పట్టణ చారిత్రక గుర్తింపును చాటిచెప్పే వారసత్వ సంపద అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రక ప్రదేశాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు.

**– నవంబర్ 11న ప్రత్యేక సమావేశం**

గడీ బురుజుల స్థల పరిరక్షణ, విఎల్టీ రద్దు అంశాలపై సమగ్రంగా చర్చించేందుకు ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

**– రాజకీయాలకు అతీతంగా ఐక్య పోరాటం**

చారిత్రక వారసత్వ పరిరక్షణ అనేది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదని, ఇది మొత్తం పట్టణానికి సంబంధించిన సామూహిక బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి గడీ బురుజుల స్థలాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకుని చారిత్రక స్థల పరిరక్షణకు అవసరమైన చర్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

# రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, మద్దతు ధర కల్పించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)



ఏర్పాటు చేస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తే రైతులు అక్కడ విక్రయించుకోవచ్చని, లేకపోతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు...

**పేదల భూములకు అన్యాయం జరగనివ్వను**


పేదల సంక్షేమం, నిరుపేదలకు న్యాయం చేయడమే తన ప్రథమ కర్తవ్యమని,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. మర్రిపల్లిగ్రామానికి సంబంధించిన భూములపై కొందరు కావాలని రాజకీయం చేస్తున్నారని అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గతంలో 2015, 2016 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వం సేకరించిన భూములకు సంబంధించి ఇప్పటికే వివిధ ప్రభుత్వ అవసరాలకు కేటాయింపులు జరిగాయని వివరించారు. 40 ఎకరాలు గత ప్రభుత్వ హయాంలోనే వివిధ అవసరాలకు వెళ్లాయని తెలిపారు.పేదల పక్షాన నిలబడటమే తన లక్ష్యమని, భూముల వ్యవహారంలో ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి అంశాన్ని పారదర్శకంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మర్రిపల్లి చెరువును గత పదేళ్ల పాలనలో పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని విప్ అన్నారు.ప్రజా ప్రభుత్వం చెరువు పనులను పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించి, ప్రజల మన్ననలు పొందుతుందనే ఉద్దేశంతోనే కొందరు కావాలనే పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.రైతులకు మేలు చేసే అభివృద్ధి పనులను రాజకీయాలకు అతీతంగా చూడాలని, మర్రిపల్లి చెరువు పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అడ్డంకులు సృష్టించడం మానుకోవాలన్నారు..

**రైతు సంక్షేమానికి పెద్ద పీట**

రాష్ట్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ నిపుణుల సూచనల మేరకు అధిక దిగుబడులు, మార్కెట్‌లో మంచి ధర లభించే ఏడు రకాల సన్న వడ్ల సాగును ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. సన్న వడ్లు సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించే నిర్ణయం రైతులకు ప్రయోజనకరంగా మారిందని తెలిపారు. కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందించడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.రైతులకు లో వోల్టేజ్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు వేములవాడ నియోజకవర్గంలో 19 నూతన సబ్ స్టేషన్లను మంజూరు చేసుకున్నామని తెలిపారు. 33/11 కేవీ, 132/33 కేవీ తదితర విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ వ్యవసాయ మోటార్లకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిప్రాజెక్టుల్లోకి గత ఏడాదితో పోలిస్తే తక్కువగా నీరు చేరిందని, గత ఏడాది సుమారు 400 టీఎంసీలకు పైగా నీరు చేరగా, ఈ ఏడాది 200 టీఎంసీలకు పైగా మాత్రమే చేరిందని వివరించారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన పరిస్థితులను కూడా రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. కరువు పరిస్థితులు కేవలం తెలంగాణకే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాలు ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. గతంలో కరోనా సమయంలో అన్ని రాజకీయ పక్షాలు ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంత ఉందో, ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే విషయంలో కూడా ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. గోదావరి జలాలను ఎగువ ప్రాంతాలకు తరలించి సాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యలు, నీటి నిల్వపై ఉన్న పరిమితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటున్నామని తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటిని వినియోగించుకోవడంతో పాటు దుమ్ముగూడెం వద్ద ఇసుక సంచులతో నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. గత తొమ్మిదేళ్లలో సుమారు 86 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తిపోసిన పరిస్థితితో పోలిస్తే,తమ ప్రభుత్వం తక్కువ కాలంలోనే సుమారు 65 టీఎంసీల నీటిని ఎత్తిపోసి ఎగువ ప్రాంతాలకు అందించే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు.జిల్లాకు మంజూరైన రైతు విజ్ఞాన కేంద్రం వేములవాడ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమని ఆది శ్రీనివాస్ అన్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులకు భూసార పరీక్షలు,పంటల ఎంపిక,నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడులపై శాస్త్రీయ సూచనలు అందుతాయని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలికంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. భూమి స్వభావం, నేలలోని పోషకాల ఆధారంగా ఏ పంటలు సాగు చేస్తే రైతులకు ఎక్కువ లాభం కలుగుతుందో నిపుణుల ద్వారా తెలియజేసే అవకాశం కలుగుతుందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కూడా రైతు సంక్షేమం, సాగునీటి వసతులు, విద్యుత్ సరఫరా, వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- **ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన చుక్క గంగారెడ్డి**



**బుగ్గారం నవంబర్ 09(ప్రజాజ్యోతి):** బుగ్గారం గ్రామ రైతుల ధాన్యం కొనుగోలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక హక్కుల కార్యకర్త, గ్రామ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి కోరారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబకు వినతిపత్రం అందజేశారు. బుగ్గారం మండల తహసీల్దార్‌కు సైతం వినతిపత్రం సమర్పించారు.ప్రతి ఏటా వరి కోతల సమయంలో ధాన్యం విక్రయించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన కొనుగోలు కేంద్రం, నిల్వ సదుపాయాలు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు బుగ్గారం ఊరగట్టు శివారులో కనీసం 40 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి చదును చేయించాలని కోరారు.ధాన్యం ఆరబెట్టడం,నిల్వచేయడం,కొనుగోలు,రవాణాకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు పక్కా రహదారి నిర్మించి శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు మంత్రి, జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వరి కోతల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# కోరుట్లలో ఘనంగా ఉర్దూ దినోత్సవ వేడుకలు

- **ఉర్దూ భాష అభివృద్ధికి ప్రభుత్వం మద్దతివ్వాలి**
- **ఎం.ఎ. వసీం**



**కోరుట్ల, నవంబర్ 9 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలో ఉర్దూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉర్దూ సొసైటీ అధ్యక్షుడు ఎం.ఎ. ఖాలిక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎం.ఎ. వసీం చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాష అభివృద్ధి, పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. మధురమైన ఉర్దూ భాష భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు ఉర్దూ భాష గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషా పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కరీంనగర్ రూరల్,నవంబర్ 09, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 4వ డివిజన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని వినాయకుని ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని,ప్రజలకు మరిన్ని సంవత్సరాల పాటు సేవలందించాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

›› ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 4వ డివిజన్‌లో "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులైన ఊరడి విజయ–తిరుపతి దంపతుల నివాసంలో దీపావళి వేడుకలు నిర్వహించారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు గాదె శివరాం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ మండల్ ప్రెసిడెంట్ మంజుల,శ్రీలత,మురళి,హరీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ విజయన్నకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

■ బొకే అందజేసి అభినందనలు తెలిపిన విజ్జన్న యువ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి



**ఎలిగేడు నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** మండలంలోని శివపల్లి గ్రామంలోని విజయరమణారావు స్వగృహానికి చేరుకున్న వినోద్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు విజయ రమణారావు అని కొనియాడారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, సామాన్య ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపడం ఆయన నాయకత్వంలోని ప్రత్యేకత అని అన్నారు. ప్రభుత్వ విప్‌గా రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు.విజయరమణారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజల ఆదరాభిమానాలతో రాజకీయ ప్రస్థానంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవకు మరింత కాలం అంకితం కావాలని అల్లం వినోద్ రెడ్డి ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కోనరావుపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

► కేక్ కట్ చేసి జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**కోనరావుపేట,నవంబర్.08 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారూ. ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరింత కాలం సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు అభిలషించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ లు చేపూరి గంగాధర్, బొమ్మెన భాస్కర్ రావు, జిల్లా కార్యదర్శులు షేక్ ఫిరోజ్ పాషా, గొట్టె రుక్మిణి, ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు రాస రవీందర్, సర్పంచులు దేవరాజు, కాశీరాం, నాగభూషణం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీరుకుల్లలో ఘనంగా ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్: నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ర్యాకల్ దేవ్ పల్లిలో ఘనంగా విజ్జన్న జన్మదిన వేడుకలు



**ఎలిగేడు నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** మండలం లోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు (విజ్జన్న) జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఉపసర్పంచ్ శివకృష్ణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూన మల్ల, పీటర్ స్వీట్లు పంపిణీ చేసి విజ్జన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు రమేష్, గోపు అరుణ్ రెడ్డి, అసంపల్లి రాజు, గుడి కందుల రాజు , నవీన్,ఎడ్ల శ్రీనివాస్ ,బండారి శీను, బాలసాని భాస్కర్ గౌడ్, మద్దెల తిరుపతి, ప్రకాష్, వినయ్ గౌడ్, దాసు, శివ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు (విజ్జన్న) జన్మదిన వేడుకలు



**ఎలిగేడు నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** ఎలిగేడు మండల కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు (విజ్జన్న) జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే విజయరమణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే విజయరమణారావు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విజ్జన్నకు భగవంతుడు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు ప్రసాదించాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, ఎలిగాడు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్యాల రమేష్, సర్పంచులు, ఏలేటి వెంకట్రెడ్డి, కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, మారం కొమురయ్య, గోపు రజిత లక్ష్మారెడ్డి, వాణి గోపాల్ రావు,లతా శ్రీనివాస్, రమాదేవి సంపత్, జముల వేణు మాధవరావు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడభీమేశ్వరాలయంలో భక్తుల సందడి

► స్వామివారి దర్శనానికి పోటెత్తిన జనం



**వేములవాడ,నవంబర్,9:ప్రాజాజ్యోతి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీభీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. దీపావళి పండుగను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తమ సొంత ఊళ్లకు చేరుకున్నారు. పండుగను జరుపుకున్న అనంతరం, సోమవారం పవిత్రమైన రోజు కావడంతో భీమేశ్వర స్వామివారి దర్శనార్థం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారికి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కల్యాణం, చండీ హోమం, కుంకుమ పూజలు, గండాదీపంలో నూనె పోయడం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు లింగార్చన వంటి వివిధ రకాల పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవి స్వయంగా ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షిస్తూ, భక్తుల రద్దీని సమీక్షించారు. క్యూలైన్ల నిర్వహణ మరియు ఇతర వసతులపై ఆలయ అధికారులకు, సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు అందించారు.

# పల్లిమక్తలో ఉచిత కంటి వైద్య శిబిరం.. గ్రామ ప్రజలకు వైద్య సేవలు





**కోనరావుపేట,నవంబర్. 09(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వేములవాడకు చెందిన శ్రీ వర్షా కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో శ్రీ వర్షా కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలను గుర్తించారు. కంటి చూపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యపరమైన సూచనలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటి పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఆసుపత్రి తరఫున సౌకర్యం కల్పిస్తామని వైద్యులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్య చికిత్స అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్‌ను శ్రీ వర్షా కంటి ఆసుపత్రి యాజమాన్యం సత్కరించింది. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలను గ్రామస్థాయిలోనే అందించేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్‌కు, శ్రీ వర్షా కంటి ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు, సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# ఎగురుతున్న కాంగ్రెస్ జెండా.. అన్న విజ్జన్న పాట

- ఎమ్మెల్యే విజయరమణారావుకు జన్మదిన కానుకగా ప్రత్యేక గీతం
- బాకం సాయికిరణ్ యాదవ్, గోదల సునీల్‌రెడ్డి వినూత్న ప్రయత్నం



**సుల్తానాబాద్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** విధేయతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ఆయన అభిమానులు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జన్మది నాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువనేత గోదల సునీల్‌రెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన 'ఎగురుతున్న కాంగ్రెస్ జెండా.. అన్న విజ్జన్న' పాటను ఆయనకు అంకితం చేశారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆయన మమేకమవుతున్న తీరును ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను పాట రూపంలో ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక గీతాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదినం సందర్భంగా విడుదల చేసిన ఈ పాట కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. పాటలోని సాహిత్యం, ఎమ్మెల్యే రాజకీయ ప్రస్థానం, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని ప్రతిబింబించే అంశాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. సుల్తానాబాద్‌తో పాటు పెద్దపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి ఈ పాటకు విశేష స్పందన లభిస్తోంది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా పాట ప్రజాదరణ పొందుతుండటంతో సోషల్ మీడియా వేదికగా పలువురు దీనిని ఆసక్తిగా వీక్షిస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.తమ అభిమాన నాయకుడిపై ఉన్న గౌరవం, పార్టీ పట్ల విధేయతను చాటుకుంటూ జన్మదిన కానుకగా ప్రత్యేక పాటను అంకితం చేయడం అభినందనీయమని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ఈ వినూత్న ప్రయత్నంతో బాకం సాయికిరణ్ యాదవ్, గోదల సునీల్‌రెడ్డి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా అడ్వకేట్ అకారి రాజేశం

- 25 కిలోల బియ్యం అందజేత



**ధర్మారం, నవంబర్ 9(ప్రజా జ్యోతి ):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బోట్లవనపర్తి గ్రామానికి చెందిన నేరెళ్ల మల్లమ్మ గత నెల 31తేదీన గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. దీంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.విషయం తెలుసుకున్న నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు అడ్వకేట్ అకారి రాజేశం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యుడు నేరెళ్ల సతీష్‌ను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ అకారి రాజేశం మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోట్లవనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పెంచాల రాజేశం, కల్లేపల్లి లింగయ్య, ఉప్పులంచ రామ్మూర్తి, మహాదేవుని మల్లేశం, కొండ్ర రాజేందర్, అకారి హన్మాండ్లు, నేరెళ్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి దరఖాస్తులు నిల్



**కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని .మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో. మండల పరిషత్ సూపర్డెంట్ గనికోట శ్రీధర్ ఆధ్వర్యంలో. సోమవారం రోజున. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై ఎలాంటి దరఖాస్తులు రాక. కార్యాలయం వెలవెలబో గ. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహనీయుల చరిత్రను వెండితెరపై ఆవిష్కరించాలి

■ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 9, ప్రజా జ్యోతి:**తెలంగాణ గడ్డపై జన్మించి, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను వెండితెరపై ఆవిష్కరించాలని ప్రముఖ సినీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. గోదావరిఖనికి చెందిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో స్వామి వివేక్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'పారడైజ్' సినిమా విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ దర్శకుడికి అభినందనలు తెలిపారు. అనంతరం ఓదెల మల్లన్న స్వామి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడి తండ్రి ఓదెల చంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, పండుగ సాయన్న వంటి పోరాట యోధుల జీవిత చరిత్రలను సినిమాల రూపంలో ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వారి పోరాట పటిమ, ధైర్యసాహసాలు, త్యాగనిరతిని నేటి యువతకు పరిచయం చేసేలా చారిత్రక చిత్రాలను నిర్మించాలని కోరారు. ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, సామాజిక ఉద్యమాలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సాగిన పోరాటాలను చారిత్రక ఆధారాలతో తెరకెక్కిస్తే తెలంగాణ చరిత్రకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మట్టి మనుషుల జీవనశైలి, స్థానిక యాస, భాషకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని అసలైన తెలంగాణ కథా చిత్రాలను రూపొందించాలని ఆకాంక్షించారు. మన ప్రాంత కళలు, సంస్కృతి, సంప్రదాయాల ప్రత్యేకతను వెండితెరపై ఆవిష్కరించి దేశవ్యాప్తంగా చాటాలని దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను కోరారు. అనంతరం ఆయనతో స్వామి వివేక్ పటేల్ కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. భవిష్యత్తులో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సామాజిక ఉద్యమాల ఇతివృత్తాలతో మరిన్ని అర్థవంతమైన చిత్రాలు రావాలని ఆకాంక్షించారు.

# బాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో విజ్జన్న జన్మదిన వేడుకలు

- శివపల్లిలో అర్ధరాత్రి అంబరాన్నంటిన సంబరాలు..
- యువత కేరింతలతో హోరెత్తిన వేడుకలు
- అభిమాన నాయకుడికి కిరీటం ధరించి.. ఖడ్గం అందించి ఘన సత్కారం





సుల్తానాబాద్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు ఎలిగేడు మండలం శివపల్లిలో అర్ధరాత్రి అంబరాన్నంటాయి. అభిమాన నాయకుడిపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్, యువనేత గోదల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్నంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసం ఎదుట ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులు, అభిమానులు, యువత సమక్షంలో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు భారీ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. డప్పు చప్పుళ్లు, యువత కేరింతలు, అభిమానుల నినాదాలతో శివపల్లి గ్రామం సందడిగా మారింది. తమ అభిమాన నాయకుడికి కిరీటం ధరించి, చేతికి ఖడ్గం అందించి ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేసి బాణాసంచా, ఉత్సాహభరిత నినాదాల మధ్య జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. దాదాపు గంటపాటు సాగిన ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. ఎప్పుడూ లేనివిధంగా ఎమ్మెల్యే నివాసం ఎదుట అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్, యువనేత గోదల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. తమకు రాజకీయంగా ప్రోత్సాహం అందించి, ప్రజాప్రతినిధిగా ఎదిగేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావుపై తమకు ప్రత్యేక అభిమానముందని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా ఆయనను కొనియాడారు. ప్రజాసేవలో ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ముందుకు సాగడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓటమి ఎదురైనా నిరాశ చెందకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాయకుడు విజయ రమణారావు అని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అలాంటి మంచి మనసున్న నాయకుడి జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య పండుగలా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రానున్నరోజుల్లో విజయ రమణారావు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రి పదవిని చేపట్టాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువనేత దుగ్యాల సంతోష్ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం ఎస్ ఎఫ్ నూతన మండల కమిటీల ఏర్పాటు

- మాదిగ సోదరులు అధిక సంఖ్యలో తరలిరావాలి



సుల్తానాబాద్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి): మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని నేడు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ, సుల్తానాబాద్ మండల ఇన్‌చార్జి అంబాల నరేష్ మాదిగ తెలిపారు. పట్టణంలోని నీరుకుల రోడ్డులో గల ఎస్సార్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ సామాజిక వర్గ హక్కుల సాధన, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, అభ్యున్నతి కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సంఘం ఆశయాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టే నాయకులు సంఘం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని, మాదిగ సామాజిక వర్గానికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంఘం కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ సోదరులు, యువకులు, సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబాల రాజేందర్ మాదిగ, అంబాల నరేష్ మాదిగ కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎల్లారెడ్డి పేట మార్కెట్ కమిటీ పాలకవర్గం



ఎల్లారెడ్డిపేట నవంబర్ 9 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం సోమవారం కరీంనగర్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. జీరాంజీ పథకం కింద మండలానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పలు గ్రామాలకు లింక్ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా బండలింగంపల్లి రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యాలు మెరుగుపడాలంటే లింక్ రోడ్ల నిర్మాణం ఎంతో అవసరమని, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సహకరించాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ మెడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్ నందికిషన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, గుండాటి రామ్‌రెడ్డి, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మానవత్వానికి నిదర్శనం: పేదింటి పెళ్ళికి తూడి లచ్చన్న ఆర్థిక సాయం

- పేద కుటుంబానికి అండగా తూడి లచ్చన్న!



గంగాధర 09/నవంబర్/(ప్రజా జ్యోతి): ఆపదలో ఉన్నవారికి, పేదలకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ప్రముఖ దాత తూడి లచ్చన్న నిరూపించారు. తన స్వగ్రామమైన గంగాధర మండలం మల్లాపూర్ లో వంగపెల్లి రేణ–నాగరాజు దంపతులకుమార్తె 'రచన' వివాహాన్నిపురస్కరించుకొని ఆయన పెద్ద మనసు చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి వివాహ ఖర్చుల నిమిత్తం తూడి లచ్చన్న రూ. 10,000/– (పది వేల రూపాయలు) నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా లచ్చన్న.. స్వయంగా వధువు కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తూ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. తమ కూతురి పెళ్ళి సమయానికి ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలిచినందుకు, ఒక పెద్ద దిక్కులా అండగా నిలబడినందుకు వంగపెల్లి రేణ–నాగరాజు కుటుంబ సభ్యులు భావోద్వేగానికిలోనయ్యారు. తమ వంతు సహాయం అందించి ఆదుకున్న దాత తూడి లచ్చన్నకు రచన కుటుంబికులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, సిద్ధియోగం వేడుకలకు ఎస్పీకి ఆహ్వానం

- ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం నాయకులు



ఎల్లారెడ్డిపేట నవంబర్ 9 (ప్రజా జ్యోతి:) ఎల్లారెడ్డిపేటలో మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రాతి ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 16, 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన, హోమం, నిర్వహిస్తున్నట్టు ఆహ్వాన పత్రిక ను అందజేశారుఎస్పీని కలిసిన వారిలో గౌడ సంఘం నాయకులు పందిర్ల లింగం గౌడ్, గంట బాల గౌడ్, నల్లమందు బాల గౌడ్, గంట దేవా గౌడ్, బుచ్చిలింగ్ సంతోష్ గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, గంట అంజయ్య గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, తుపాకుల వెంకటి గౌడ్ తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి విలువిద్య పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక



కరీంనగర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో నవంబర్ 3 నుంచి 5 వరకు నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్–19 రాష్ట్రస్థాయి విలువిద్యపోటీల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వావిలాలపల్లికి చెందిన విద్యార్థిని కూన వందన ద్వితీయ స్థానం సాధించింది. దీంతో డిసెంబర్‌లో మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించే జాతీయస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రతిభను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## శాతవాహన యూనివర్సిటీలో అక్రమ తవ్వకాలు, చెట్ల నరికివేతపై విచారణ జరపాలి

- కలెక్టర్, అటవీ శాఖ అధికారులకు విద్యార్థుల ఫిర్యాదు



కరీంనగర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) శాతవాహన విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న భారీ తవ్వకాలు, మట్టి తరలింపు, ఏళ్ల నాటి చెట్ల నరికివేతపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో పది అడుగులకు పైగా లోతుతో తవ్వకాలు చేపట్టడం వల్ల పర్యావరణం, పచ్చదనం దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. నెమళ్లు, ఇతర పక్షుల సహజ ఆవాసాలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి, తవ్వకాలు, మట్టి తరలింపు, చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పర్యావరణ నిబంధనలు, వాల్టా చట్టం ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్‌యూ జేఏసీ చైర్మన్ కారికే మహేష్, అధ్యక్షుడు కేశవ్, ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ శివాజీ, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్ తదితరులు ఉన్నారు.

# దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు మున్నూరు కాపు సంఘం నేతల అభినందనలు

► 'ది ప్యారడైజ్' సినిమాలో పటేల్ పాటల చిత్రీకరణపై ప్రశంసలు



**వేములవాడ,నవంబర్,9:ప్రజాజ్యోతి.** ప్రముఖ సినీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మరియు మున్నూరు కాపు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాలో పటేల్ పాటలను అద్భుతంగా చిత్రీకరించడంతో పాటు, మున్నూరు కాపుల సామాజిక గుర్తింపును ప్రతిబింబించే 'పటేల్' పదానికి ప్రాధాన్యతనిస్తూ చూపించినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సినిమా వంటి శక్తివంతమైన మాధ్యమం ద్వారా ఒక సామాజిక వర్గం సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం ప్రజల్లోకి వెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన తండ్రి ఓదెల చంద్రయ్య పటేల్‌ను కూడా ఆత్మీయంగా అభినందించి, స్వామివారి కండువా, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. సినిమా రంగంలో తనదైన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న శ్రీకాంత్ ఓదెల తన చిత్రంలో పటేల్ గుర్తింపునకు స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. యువత తమ మూలాలను, సంస్కృతిని గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శ్రీకాంత్ ఓదెల భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన చిత్రాలను రూపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.జీఎంఏ కన్వీనర్ సంఘాని రజనీకాంత్ పటేల్ మాట్లాడుతూ.. సినీ రంగంలో శ్రీకాంత్ ఓదెల సాధిస్తున్న విజయాలు అభినందనీయమని, తన సినిమా ద్వారా పటేల్ గుర్తింపుకు ప్రాధాన్యత ఇవ్వడం మున్నూరు కాపు సమాజానికి ఆనందకరమైన విషయమని అన్నారు. కళలు, సినిమా వంటి మాధ్యమాలు సమాజంలోని వివిధ వర్గాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువ దర్శకులు తమ ప్రతిభతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే న్యూస్ నెట్‌వర్క్ మేనేజింగ్ డైరెక్టర్, జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ పటేల్ సంఘం జనరల్ సెక్రటరీ పెరిక రమేష్ పటేల్, అకుల వివేక్ పటేల్, యువ నాయకుడు సాదుల వర్షిత్ పటేల్, అమెరికా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జీఎంఏ కన్వీనర్ సంఘాని రజనీకాంత్ పటేల్‌ను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల శాలువాతో సత్కరించి అభినందించారు.

# భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య



**కరీంనగర్ క్రైం, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):** భర్త వేధింపులు భరించలేక ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ రూరల్ మండలం ఇరికుల్ల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన ఇమ్మడి ముత్తయ్య కుమార్తె శ్రావంతి (35)కి 11 ఏళ్ల క్రితం ఇరికుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి సంపత్ (42)తో వివాహం జరిగింది.పెళ్లి సమయంలో రెండు వాహనాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.8 లక్షల నగదు ఇచ్చారు.వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.గత ఆరు నెలలుగా తండ్రివద్ద ఉన్న ప్లాటును విక్రయించి డబ్బులు తీసుకురావాలని సంపత్ భార్యను వేధిస్తూ తరచూ గొడవపడుతూ శారీరకంగా హింసించేవాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు,ఈ విషయంపై గతంలో పెద్దమనుషుల సమక్షంలో సంపత్‌కు నచ్చజెప్పినా అతడి వేధింపులు ఆగలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున ఇంట్లోనే శ్రావంతి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.శ్రావంతి మృతికి భర్త వేధింపులే కారణమని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పంచనామా,పోస్టుమార్టం నిర్వహించారు.కాగా నిందితుడు సంపత్ పరారీలో ఉన్నాడని,అతడికోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఎంటెక్ లో ఖని విద్యార్థి ప్రతిభ


■ సింగరేణి కార్మికుడి కుమారుడు గోల్డ్ మెడల్



**గోదావరిఖని, నవంబర్ 9 ( ప్రజాజ్యోతి ) :** కొంత మంది విద్యార్థులు చిన్నప్పటి ఒక లక్ష్యాన్ని పెట్టుకుంటారు.ఆ లక్ష్యాన్ని సాధించడానికి అహర్నిశలు కృషి చేస్తుంటారు.గోదావరిఖనికి చెందిన సింగరేణి కార్మికుడి కొడుకు ఇంజపురి రవితేజ అలాంటి కోవకు చిందిన విద్యార్థి,తన ప్రతిభతో అసాధారణ విజయం సాధించి కోల్బెల్టు యువతకు ఆదర్శంగా నిలిచాడు. రవితేజ చిన్నప్పటి నుంచి తన ప్రతిభను నమ్ముకున్నాడు.సిలబస్ పై ధ్యాస,జీవితం మీద ప్రేమ,అన్నింటికి మించి తల్లిదండ్రులు పడుతున్న కష్టానికి మరిచిపోలేని బహుమతి ఇవ్వాలనుకున్నాడు. ఇక అంతే వెనక్కి తిరిగి చూడలేదు. ఎంతో కష్టమనుకున్న ఉన్న తఇంజనీరింగ్ విద్యపైనే గురి పెట్టాడు.కష్టపడి చదివి ప్రతికూలతలను జయించాడు.ఎంటెక్ సీఎస్ఈలో విజేతగా నిలిచాడు.గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకు గొప్ప బహుమతిని అందించాడు.ఆత్మవిశ్వాసం, పట్టుదలను నమ్ముకుని ఇష్టపడి చదివితే విజయం మన గుమ్మం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించాడు.గోదావరిఖని గాంధీనగర్ లో నివాసముండే సింగరేణి కార్మికుడు ఇంజపురి నర్సయ్య, విజయలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు.ఈ ముగ్గురూ చదువులో చిచ్చరపిడుగులే. క్రమశిక్షణతో పెరిగిన వీరిలో పెద్ద కుమారుడు రవితేజ ఇక్కడే సెయింట్ పాల్ స్కూల్లో పదో తరగతి చదివాడు.చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం,ఏదో సాధించాలన్న తపనతో ఉండటం చూసిన తల్లిదండ్రులు ఇంటర్ విద్య కోసం కరీంనగర్ ఎస్ఆర్ కాలేజీలో చేర్పించారు.ఆ తర్వాత బీటెక్ కరీంనగర్ వాగేశ్వరి కళాశాలలో పూర్తి చేసి హైదరాబాద్లోని ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఉద్యోగం సంపాదించాడు. కానీ, రవితేజకు ఎక్కడో వెలితి ఉన్నట్టుగా గుర్తించాడు. తన గోల్ ఒక్కటే... ఎంటెక్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్నదే. ఇక అంతే మళ్లీ వాగేశ్వరి కాలేజీలో ఎంటెక్ సీఎస్ఈలో చేరాడు. చివరకు లక్ష్యం సాధించి గోల్డ్ మెడల్ ను ముద్దాడాడు.కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలో యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న రవితేజ తన తల్లిదండ్రులకు బహుమానంగా అందించాడు.మనకంటూ ఒక లక్ష్యం ఉంటే విజయం వెతుక్కుంటూ వస్తుందని నిరూపించిన రవితేజను తల్లిదండ్రులతో పాటు బంధు,మిత్రులు,స్థానికులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల నియామకం

♦ గ్రామస్థాయి పార్టీ అధ్యక్షులను ప్రకటించిన మండల అధ్యక్షుడు రూప్లా నాయక్




**ధర్మారం, నవంబర్ 09 (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ధర్మారం మండలంలోని 28 గ్రామాలకు నూతన గ్రామ శాఖ అధ్యక్షులను నియమించారు.ఈ సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రూపుల నాయక్ నూతనంగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షులను ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ కార్యకర్తలకు అండగా ఉండాలని పేర్కొన్నారు.

›» నూతనంగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షులు

1. అచ్చె తిరుపతి – పెరుకపల్లె 2. వేల్పుల శంకర్ – దొంగతుర్తి 3. భూక్యా బాలు నాయక్ – లంబాడితండా (బి) 4. పుట్ట మహేందర్ – కొత్తపల్లె 5. దాడి రాజేష్ – గోపాల్‌రావుపేట 6. చంటి అనిల్ – మల్లాపూర్ 7. బొడ్డుపల్లి నాగరాజు – రామయ్యపల్లి 8. కాంపెల్లి పోచయ్య – కొత్తూరు 9. బైరి వెంకన్న – పత్తిపాక 10. చేనెల్లి సత్తయ్య – శాయంపేట 11. సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి – బొమ్మారెడ్డిపల్లి 12. భూరగడ్డ శంకరయ్య – రచ్చపల్లి 13. సింగం తిరుపతి – పైడిచింతలపల్లి 14. ఉత్తేర్ల శ్రీనివాస్ – కొత్తపల్లి (న్యూ) 15. కందునూరి పోచయ్య – చింతలపల్లి 16. ఐతిని మహేందర్ – కమ్మరిఖాన్‌పేట 17. జెల్ల సంపత్ యాదవ్ – బొట్లవనపర్తి 18. గౌడ గోవింద్ – చామనపల్లి 19. గుడికందుల సురేష్ – ఖిలావనపర్తి 20. దేవి శంకరయ్య – ఎర్రగుంటపల్లి 21. అరకొంతపు స్వామి రెడ్డి – నర్సింగపూర్ 22. కదారి మహేష్ – బంజేరుపల్లె 23. ఉత్తమ్ రాజయ్య – మేదారం 24. కాల్వ రామకృష్ణ – ఖానంపల్లి 25. భానోత్ నరేష్ నాయక్ – నాయకంపల్లి 26. తుమ్మల తిరుపతి – ధర్మారం టౌన్ 27. బత్తిని రవి – నర్సింహులపల్లి 28. ఇమ్మిడిశెట్టి శంకరయ్య – బుచ్చయ్యపల్లి, 29. మండలంలోని 28 గ్రామాలకు అధ్యక్షుల నియామకంతో గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి మరింత బలం చేకూరుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొత్త నరసింహులు, పార్టీ నాయకులు చింతల ప్రదీప్ రెడ్డి,కొడారి హనుమయ్య,ధ్యా గేటి ఉదయ్,కాడే సూర్యనారాయణ,పట్టణ అధ్యక్షులు తుమ్మల తిరుపతి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే దేనికైనా సిద్ధం

■ బీజేపీ, కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్ నవంబర్ 9( ప్రజాజ్యోతి)** కరీంనగర్ డంప్ యార్డ్ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న అర్థరహిత ప్రకటనలపై కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక బీఆర్ఎస్ నగర కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

›» అభివృద్ధిని అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు

కరీంనగర్ ముఖచిత్రాన్ని మార్చి, నగర అభివృద్ధి ప్రదాతగా నిలిచింది మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో, గంగుల కమలాకర్ హయాంలో కరీంనగర్‌కు వందల కోట్ల నిధులు తెచ్చి అద్భుతమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని గుర్తుచేశారు. అభివృద్ధి పనులను అడ్డుకోవాల్సిన ఖర్మ, అవసరం తమకు లేదని తేల్చిచెప్పారు.

›» కేంద్రంలో మీరే.. రాష్ట్రంలో మీరే.. దమ్ముంటే కేసులు పెట్టి జైల్లో తోయండి

కాంట్రాక్టర్లను భయపెడుతున్నారని, పనులను అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. నగరంలో మున్సిపల్ అధికారాల్లో బీజేపీ ఉంది, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది, కేంద్రంలోనూ బీజేపీ అధికారంలో ఉందని గుర్తుచేశారు.మీ చేతుల్లోనే పోలీస్ శాఖ ఉంది, సీబీడీ ఉంది, సీబీఐ ఉంది, సమస్త వ్యవస్థలు మీ దగ్గర ఉన్నాయి. మరి ఇంకెవరిని చూసి భయపడుతున్నారు? కాంట్రాక్టర్లను ఎవరు భయపెట్టారో, అభివృద్ధిని ఎవరు అడ్డుకుంటున్నారో దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే కేసులు పెట్టండి.. అరెస్టులు చేసి జైల్లో పెట్టండి! క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్‌పై బురద జల్లుతూ చిల్లర రాజకీయాలు చేస్తారా?" అని నిలదీశారు. బండి సంజయ్ స్వయంగా కేంద్ర హోంశాఖలో ఉన్నారని, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కూర్చొని, ఎవరు పనులు అడ్డుకుంటున్నారో వారిపై తక్షణమే కేసులు పెట్టి సమగ్ర విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా చిల్లర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో నగర బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

- ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు సర్పంచుల సూచనలు





**ధర్మారం,నవంబర్ 9 (ప్రజా జ్యోతి ):** ధర్మారం మండలంలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశాలున్న నేపథ్యంలో రైతులకు ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని మండల సర్వసభ్య సమావేశంలో చర్చించారు. సోమవారం ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి. సుమలత, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిని సభకు వివరించారు.

### 15 శాతం వర్షపాతం లోటు

వ్యవసాయ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగు చేపట్టేలా సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండలంలో సాధారణం కంటే 15 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలమట్టాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.

### విద్యుత్ సమస్యలపై సర్పంచుల ప్రస్తావన

విద్యుత్ శాఖ ఏఈ మునీందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని లూజ్ విద్యుత్ లైన్లను గుర్తించి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. అయితే గోపాల్‌రావుపేట గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించలేదని సర్పంచ్ సంకసాని సౌజన్య సభ దృష్టికి తీసుకురాగా, ఏఈ మహిపాల్ రెడ్డి స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఆరుతడి పంటల సాగుకు అధికారులు సూచనలు చేస్తున్నప్పటికీ ఏయే పంటలు సాగు చేయాలి? రోజుకు ఎన్ని గంటల విద్యుత్ సరఫరా ఉంటుంది? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని మల్లాపూర్ సర్పంచ్ మంద శ్రీనివాస్ ప్రశ్నించారు. దీనిపై ఏఈ మునీందర్ రెడ్డి స్పందిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఇంకా మార్గదర్శకాలు అందలేదని, ఆదేశాలు వచ్చిన వెంటనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

### భూ రీ సర్వేకు సహకరించాలి

డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూ రీ సర్వే ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని, అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో సర్పంచులు గ్రామసభల ద్వారా రైతులకు భూ రీ సర్వేపై అవగాహన కల్పించాలని సూచించారు. రేషన్ దుకాణాల నిర్వహణలో సర్పంచులను భాగస్వామ్యం చేయాలని పలువురు సర్పంచులు సమావేశంలో కోరారు

### అంగన్వాడీ భవనాల నిర్మాణంపై చర్చ

ఐసీడీఎస్ సూపర్వైజర్ బ్లాండిన్ మాట్లాడుతూ పత్తిపాక, ధర్మారం ప్రకాష్‌నగర్ గ్రామాల్లో అంగన్వాడీ భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయని, త్వరలోనే మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నర్సింగాపూర్‌లో అంగన్వాడీ భవన నిర్మాణానికి గ్రామసభ తీర్మానం చేసినప్పటికీ మంజూరు ఎందుకు కాలేదని సర్పంచ్ బొంగుటకు కొమురయ్య ప్రశ్నించగా, ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని, త్వరలో మంజూరు లభించే అవకాశం ఉందని సూపర్వైజర్ వివరించారు. కమ్మర్‌ఖాన్‌పేట అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టును భర్తీ చేయాలని సర్పంచ్ ఇరుగురాళ్ల మహేష్ కోరారు.

### ఉపాధి హామీ పథకంతో నీటి సంరక్షణ పనులు

ఉపాధి హామీ ఏపీఓ రవి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయని తెలిపారు. పశువుల తాగునీటి అవసరాల కోసం నీటి తొట్టెలు, వ్యవసాయ అవసరాల కోసం పంట కుంటలు నిర్మించుకోవాలని సర్పంచులకు సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వీబీజీ రామ్ పథకం ద్వారా సమకూరుస్తామని వెల్లడించారు.

### పశుగ్రాసం సాగుతో రైతులకు ప్రోత్సాహకం

పశువైద్యాధికారి అనిల్ మాట్లాడుతూ రైతులు పశువుల మేత అవసరాల కోసం గ్రామాల్లో రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేపట్టాలని సూచించారు. వరుసగా మూడు సంపత్సరాలు పశుగ్రాసం సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా రూ.50 వేల ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు.

### అర్హులకు త్వరలో కొత్త పింఛన్లు

ఎంపీడీవో వి. సుమలత మాట్లాడుతూ నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హుల జాబితా సిద్ధమైందని, త్వరలోనే అర్హులకు కొత్త పింఛన్లు అందనున్నాయని వెల్లడించారు.

### మత్తు పదార్థాల సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతాం

ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం మాట్లాడుతూ.. మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలను ఎవరూ ప్రోత్సహించవద్దని కోరారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సర్పంచులు గ్రామసభలు నిర్వహించే సమయంలో తమకు ముందస్తు సమాచారం అందిస్తే, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు, యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉచిత పులిహోర ప్రసాద వితరణ ప్రారంభం

- భక్తులకు రూ. 40 లకే దీపాలు అందించాలని ఈవో ఆదేశం



**వేములవాడ,నవంబర్,9:ప్రజాజ్యోతి** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రంలో భక్తుల కోసం ఉదయం పూట ఉచిత పులిహోర ప్రసాద వితరణను ఆలయ ఈవో రమాదేవి ఈరోజు ప్రారంభించారు. ఈ ఆలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు స్వామివారికి నిర్వహించే 'అన్నపూజ' అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్న విషయం తెలిసిందే. దీనికి అదనంగా ఈరోజు నుండి ఉదయం వేళల్లో ఉచిత పులిహోర వితరణను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన ఈవో రమాదేవి , దీపాల కౌంటర్ వద్ద టెండర్ దారులు ప్రమిదలను ఎంత రేటుకు విక్రయిస్తున్నారో నేరుగా భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులపై అదనపు భారం పడకుండా, నిర్ణయించిన రూ. 40 లకే దీపాలను అందించాలని కాంట్రాక్టర్‌కు స్పష్టమైన సూచనలు చేశారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హోంగార్డులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భీమేశ్వరుని సన్నిధిలో విప్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు




**వేములవాడ,నవంబర్,9 ప్రజాజ్యోతి:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానఅనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారినిప్రభుత్వ,విప్,వేములవాడ శాసనసభ్యులుఆది.శ్రీనివాస్ కుటుంబసమేతంగాదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆలయ అర్చకులు, వేద పండి తులు స్వస్తి పలికి స్వాగతం అందించారు. అనంతరం ఆల యమండపంలోవేదపండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డిఈఓ శ్రీ ప్రతాప్ నవీన్ కుమార్, ఏఈఓ లు జయ కుమారీ , లక్ష్మణరావు ఎమ్మెల్యే కు స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో దీపారాధన చేసి, స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రజావాణికి రెండు అర్జీలు

- సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి
- ఎంపీడీవో కృపాకర్



**ఎండపల్లి, నవంబర్ 9 ప్రజాజ్యోతి** ఎండపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో డి. కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు అర్జీలు స్వీకరించారు., అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవో సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల పట్టివేతకు కమిషనర్ రాఘవేంద్ర ఆదేశాలు

- ప్రజల భద్రతకు ప్రాధాన్యత
- కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి మున్సిపల్ సిబ్బంది





**కోరుట్ల, నవంబర్ 09 ప్రజాజ్యోతి** పట్టణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వీధి కుక్కల సంచారంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కుక్కల పట్టివేత కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ రాఘవేంద్ర ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యంగా చిన్నారులు,వృద్ధులు వీధి కుక్కల కారణంగా ఇబ్బందులు పడకుండా, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో భాగంగా కమిషనర్ రాఘవేంద్ర ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది చేపట్టిన ఈ కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# టీఎస్ మేసా కోరుట్ల డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు

► మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యం : ఫసీఉద్దీన్ షకీల్





**కోరుట్ల, నవంబర్ 09 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.డి. ఫసీఉద్దీన్ షకీల్ పర్యవేక్షణలో కోరుట్ల డివిజన్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఫసీఉద్దీన్ షకీల్ మాట్లాడుతూ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ఉద్యోగుల మధ్యఐక్యత పెంపొందించడమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్.కె. ముఖ్తారుద్దీన్, అధ్యక్షులుగా ఎం.డి. హమీదుల్లాహ్ ఖాన్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.డి. సిరాజ్, సహాధ్యక్షులుగా ఎం.డి. మొయిజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. ఆమెర్ సోహెల్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. రహమత్ అలీ, కోశాధికారిగా ఎం.డి. ఖాలిద్ ఎన్నికయ్యారు.అలాగే ఉపాధ్యక్షులుగా ఎం.డి. సలావుద్దీన్, అహ్మద్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.డి. కలీముద్దీన్, అబ్దుల్ హకీమ్, వివిధ విభాగాల కార్యదర్శులుగా పలువురిని నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి ఐక్యతతో కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఫసీఉద్దీన్ షకీల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్దన్న ,భీమన్న ఆలయానికి భూదానం

► యాదవ సంఘానికి రెండు గుంటల స్థలం అందజేత.. ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**ఎండపల్లి, నవంబరు 9, ప్రజా జ్యోతి** మండలంలోని రాజరాంపల్లి గ్రామంలో పెద్దన్న భీమన్న ఆలయ నిర్మాణానికి ఏలేటి కుటుంబం భూదానం చేసింది. కీర్తి శేషులు ఏలేటి రాజారాం రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఏలేటి చంద్రా రెడ్డి గ్రామంలోని రైస్‌మిల్ సమీపంలో రెండు గుంటల స్థలాన్ని యాదవ సంఘానికి అందజేశారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.కాగా అనంతరం యాదవ సంఘ సభ్యులు ఆలయానికి భూదానం చేసిన ఏలేటి చంద్రారెడ్డి, ఏలేటి వారసుల్ని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచి సంఘ రమేష్, ఉపసర్పంచి మెరుగు జంపయ్య, ఏలే టి కుటుంబ సభ్యులు విజయమోహన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రాందేవ్‌రెడ్డి, అనిల్ రెడ్డితో పాటు యాదవ సంఘం కులపెద్దలు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ప్రజావాణి.. రెండు ఫిర్యాదుల స్వీకరణ



**కోరుట్ల,నవంబర్ 09ప్రజాజ్యోతి** స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌లో సోమవారం ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం రెండు ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖకు ఒకటి, మున్సిపల్ శాఖకు ఒకటి ఉన్నాయి.ఫిర్యాదులను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ ఆదేశించారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 32



**జగిత్యాల, నవంబర్ 9, ప్రజాజ్యోతి.** ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి,నిర్ణీతసమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె.వైప్రసాద్,ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు,జిల్లా అధికారులు,వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

♦ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 9, ప్రజాజ్యోతి** వానాకాలం వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. రైతులు మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్రాల ప్రారంభానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పండుగ వేళ.. పోలీసులకు ఆటో యూనియన్ అభివాదం!

- ఎస్సై ఉదయ్‌కుమార్‌కు దీపావళి శుభాకాంక్షలు
- శాలువాతో ఘన సత్కారం




**వెల్గటూర్, నవంబర్ 9, ప్రజా జ్యోతి** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జై హనుమాన్ డీజిల్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు సోమవారం వెల్గటూర్ ఎస్సై ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సంఘు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి కుశనపల్లి దుర్గయ్య, ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, కోశాధికారి బిడారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు అనుమాల నారాయణ, పత్తిపాక నరేష్, హనుమాల భీమయ్య, జర్రు మొగిలి, కొల్లూరి నరేందర్, రాపాక కోటయ్య, దాసరి సురేష్, పంజాల రాజేందర్‌తో పాటు యూనియన్ నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభినందనల వెల్లువ

- జువ్వాడి నర్సింగరావును సత్కరించిన డాక్టర్ రఘు, అజార్ భాయ్!
- పార్టీలు వేరైనా ఆత్మీయత ఒక్కటే.. రాజకీయ హుందాతనాన్ని చాటిన తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నాయకులు



**కోరుట్ల,నవంబర్ 09 ప్రజాజ్యోతి** రాజకీయాల్లో భిన్న సిద్ధాంతాలు,వేర్వేరు పార్టీలు ఉన్నప్పటికీ వ్యక్తిగత గౌరవం, ఆత్మీయ సంబంధాలకు ఎలాంటి అడ్డంకులు ఉండవని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ నాయకులు చాటిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి నర్సింగరావును తెలంగాణ రక్షణ సేన నాయకులు డాక్టర్ రఘు, అజార్ భాయ్ ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

›» డాక్టర్ రఘు, అజార్ భాయ్ చొరవతో ప్రత్యేక గుర్తింపు!

ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ రఘు, అజార్ భాయ్ చూపిన చొరవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణంగా రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, విభేదాలు కనిపించే ప్రస్తుత పరిస్థితుల్లో వాటన్నింటినీ పక్కనపెట్టి మరో రాజకీయ పార్టీకి చెందిన నాయకుడిని కలిసి అభినందించడం రాజకీయ హుందాతనానికి నిదర్శనంగా నిలిచింది.జువ్వాడి నర్సింగరావు వెలమ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడాన్ని స్వాగతిస్తూ, ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు, సమాజానికి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

›» పార్టీలు వేరైనా.. పలకరింపులో ఆత్మీయత!

రాజకీయాలు ఎన్నికల వరకు, పార్టీలు సిద్ధాంతాల వరకు మాత్రమే పరిమితం కావాలని, వ్యక్తుల మధ్య గౌరవం, స్నేహసంబంధాలు కొనసాగాలని ఈ సందర్భంగా డాక్టర్ రఘు, అజార్ భాయ్ చొరవ స్పష్టం చేస్తోంది. రాజకీయాలకు అతీతంగా నాయకులను గౌరవించడం, మంచి పరిణామాలను అభినందించడం ద్వారా సమాజంలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని వారి అభినందన కార్యక్రమం సందేశాన్నిచ్చింది.

›» చర్చనీయాంశంగా మారిన కలయిక!

ఒకవైపు రాజకీయ భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నప్పటికీ మరోవైపు పరస్పర గౌరవానికి ప్రాధాన్యతనిస్తూ డాక్టర్ రఘు, అజార్ భాయ్ జువ్వాడి నర్సింగరావును కలిసి అభినందించడం స్థానికంగా ప్రత్యేక చర్చకు దారితీసింది. ఈ కలయిక రాజకీయాలకు అతీతంగా వ్యక్తిగత సంబంధాలను గౌరవించే సంస్కృతికి ఒక ఉదాహరణగా నిలిచింది.రాజకీయాల్లో విభేదాలు సహజం.. కానీ వ్యక్తుల మధ్య గౌరవం శాశ్వతం అనే సందేశాన్ని డాక్టర్ రఘు, అజార్ భాయ్ తమ అభినందనల ద్వారా చాటిచెప్పారు.